ఘనంగా వేమన జయంతి

వేమన జయంతి నిర్వహిస్తున్న రెడ్డి సేవా సంఘం నాయకులు

అచ్చంపేటటౌన్, జనవరి 19 : అచ్చంపేట పట్టణంలోని రెడ్డి భవన్‌లో వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ బ్రౌన్ ద్వారా వేమన పద్యాలు 1839లో పుస్తకం రూపంలో తొలి సారిగా వెలుగులోకి వచ్చాయన్నారు. పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పి ప్రజల్ని మెప్పించాడన్నారు. ఆటవెలదితో అద్భుతమైన కవిత్వం అనంతమైన విలువ గల సలహాలు, సూచనలు ఇచ్చారని వివరించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు జైపాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డితది తరులు పాల్గొన్నారు.

సింగిల్‌విండో వైస్‌చైర్మన్‌కు ఘనసన్మానం

వెల్దండ,జనవరి 19 : మండల సింగిల్‌విండో వైస్‌చైర్మన్‌గా ఎన్నికైన ఎనుముల రాజేం దర్‌రెడ్డిని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజేం దర్‌రెడ్డిని సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగులు నాయక్, శేఖర్‌ముదిరాజు, రాఘవేందర్‌డ్డి, మత్స్యశాఖ డైరెక్టర్ వెంకటయ్య, కొండల్‌యా దవ్, రాజు, ప్రభాకర్,ప్రవీణ్ తది తరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కశిరెడ్డి రాక

కల్వకుర్తి, జనవరి 19 : మండలంలోని బెక్కెర గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనంతోపాటు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేసేం దుకు శనివారం ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి హాజరవుతున్నారని సర్పంచ్ పాండురం గారెడ్డి చెప్పారు. ఉదయం 8 గంటలకు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు నిర్వ హిస్తామని ఆయన చెప్పారు.

కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి విరాళాలు

వెల్దండ, జనవరి19 : మండలంలోని కొత్ర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కంఠ మహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి పలువురు విరాళాలు అందజేశారు. శుక్రవారం కొత్ర గ్రామానికి గట్టుతిరుపతయ్య రూ.10వేలు, బాలరాజుగౌడ్ రూ.5వేలు నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం తాలూకా ఉపాధ్య క్షుడు నాగరాజుగౌడ్, వెంకటయ్యగౌడ్, నాగేశ్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, అశోక్‌గౌడ్ ఉన్నారు.

ఆదాయ మార్గాలను పెంచడమే లక్ష్యం

మహిళారై తులకుప నిముట్లనుఅం దజేస్తున్నఐ సీఐసీఐప్రాజెక్టుమే నేజర్

అమ్రాబాద్, జనవరి 19 : ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కుమ్మ రోనిపల్లి, జంగారెడ్డిపల్లి, బీకే తిర్మలాపూర్ తదితర గ్రామాల మహిళా రైతులకు రూ.42ల క్షల విలువైన వ్యవసాయ పనిముట్లను శుక్రవారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐసీఐసీఐ ప్రాజెక్టు మేనేజర్ రజి నీకాంత్ మాట్లాడుతూ వ్యవసాయంలో రైతుల ఖర్చులను తగ్గించి ఆదాయ మార్గాలను పెంచడమే లక్ష్యంగా మహిళా రైతులకు వ్యవసాయ పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఉపయోగపడే పనిముట్లను అందజేసి మహిళా సంఘాలు ఆర్థిక స్వాలంభన సాధించాలని, సమయానుగుణంగా వ్యవసాయ పనులకు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ శారద, ఎంపీపీ శ్రీనివాసులు, ఎంపీడీవో రామ్మో హన్, ఎంపీవో వెంకటయ్య, ఏడీఏ చంద్రశేఖర్, ఏవో సందీప్, ఏఈవో భార్గవి, ఫౌండే షన్ సభ్యులు నందిని, స్వాతి,లిం గేశ్వర్, తిరుపతయ్య మహిళా రైతులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేయించాలి

తిమ్మాజిపేట,జనవరి 19 : గ్రామాల్లో 18 ఏండ్లు నిండిన యువతీ యువకులతో ఓటరు నమోదు చేయించాలని తాసీల్దార్ మోహన్ బూత్ లెవెల్ అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం తాసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని, ఆదివారాల్లో గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహించా లని, అడ్రస్ మార్పులకు సంబంధించిన ద రఖాస్తులు కూడా స్వీకరించాలని సూచించా రు. కార్యక్రమంలో 38 బూత్‌లకు సంబం ధించిన అధికారులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, జనవరి 19 : 18 ఏండ్లు నిం డిన యువతీ యువకులు ఓటరుగా నమో దు చేసుకోవాలని తాసీల్దార్ హిమబిందు సూచించారు. శుక్రవారం తాసీల్దార్ కార్యా లయంలో ఆమె మాట్లాడుతూ జనవరి 1వ తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఈనెల 20,21 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాల్లో ఓటునమోదు చేసుకోవాలన్నారు.

నేడు, రేపు స్పెషల్ క్యాంపెయిన్

కొల్లాపూర్, జనవరి 19 : మండలంలోని శని, ఆదివారాల్లో ఓటరు నమోదు కోసం స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు కొల్లా పూర్ తాసీల్దార్ శ్రీకాంత్ శుక్రవారం ప్రకట నలో తెలిపారు. జనవరి 1వ తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదుకు ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవా లని సూచించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బహిరంగ ప్రకటన

తేది: 19-01-2024

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన యస్.మంజుల భర్త యస్. చంద్రశేఖర్ శెట్టి నిర్ధేశించి జారీ చేస్తున్న బహిరంగ ప్రకటన, నా క్లయింట్ పేరట దాన రిజిస్ట్రేషన్ రిజిస్ట్రీకాబడిన దస్తావేజు కొల్లాపూర్ సబ్‌రిజిస్ట్రేషన్ ఆఫీసు దస్తావేజు నెం. 339/2002లో నా క్లయింట్ పేరు సోమిశెట్టి మంజుల అలియాస్ వరలక్ష్మమ్మ భర్త సోమిశెట్టి చంద్రశేఖర్, వయస్సు: 46 సం॥లు, నివాసం: ఎల్లూరు గ్రామం, కొల్లాపూర్ మండలము, నాగర్ కర్నూల్ జిల్లా, తెలంగాణ అయిన నా క్లయింట్ పేరట నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలము, ఎల్లూరు గ్రామ పరిధిలో గల గృహము పాతది ఇంటి నెం.4-158, కొత్త ఇంటి నెం.2-35, ఇట్టి ఇంటి మొత్తం విస్తీర్ణం 600.00 గజాలు కలదు. కట్టడం విస్తీర్ణం: 1750.00 చ॥ ఫీట్లు గల గృహము కలదు. నా క్లయింట్ పేరు వివాహము ముందు వరలక్ష్మమ్మ వున్నది. ఆ తరువాత యస్. మంజుల పేరు మార్చబడినది. అదే విధంగా ఆధార్ మరియు పాన్ కార్డుల నందు యస్. మంజుల పేరట మార్చబడినది. సోమిశెట్టి మంజుల భర్త॥ సోమిశెట్టి చంద్రశేఖర్ శెట్టి అని సవరణ దస్తావేజు 2772/2023 పైన పేర్కొన్న దస్తావేజులోని పేరు మరియు సవరణ చేసి దస్తావేజు పొందిన వారు ఒక్కరే. పై వ్యక్తి పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే (7) రోజుల కాలంలోగా దిగువ అడ్రస్సును సంప్రదించగలరు. ఏమైన తదుపరి క్లయిమ్‌లు హక్కులు పరిశీలించబడవు.

S.LAXMAN GOUD Advocate
Opp. RDO Office. Wanaparthy Town & Dist
Cell No.9441842845

గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- *కలెక్టర్ ఉదయ్‌కుమార్*
- *అధికారులతో సమావేశం*

నాగర్‌కర్నూల్, జనవరి 19: 75వ గణతం త్ర దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఉదయ్‌కు మార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మీటింగ్‌హాల్‌లో ఈనెల 26వ స్థానిక పోలీస్ గ్రౌండ్‌లో నిర్వహించే 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత ఏడాది ఆగస్టు 15న నిర్వహించిన స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలను అధికారులందరూ సమన్వ యంతో నిర్వహించారని, ఈసారి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేం దుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. వేడుకల్లో అధికారులకు కేటాయించిన విధులు పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవం తం చేయాలన్నారు. పరేడ్ మైదానంలో ప్రభు త్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ డీ ఆర్‌డీఏ, అటవీ, హార్టికల్చర్, అగ్రికల్చర్, వెట ర్నరీ, ఎస్సీ కార్పొరేషన్ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా ఉండాలన్నా రు. జాతీయ జెండా ఎగురవేయడం, వేదిక అ లంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, తాగునీరు, సాం స్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసాపత్రాల జారీ, ప్రొటోకాల్ మేరకు ఆ హ్వాన పత్రికలు పంపిణీ చేయాలన్నారు. పట్ట ణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిళ్లు ఇ వ్వాలన్నారు. పోలీస్‌పరేడ్ మైదానంలో షామి యానా, కుర్చీలు, బారి కేడింగ్ ఏర్పాట్లు పర్య వేక్షించాలని తాసీల్దార్, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. విద్యార్థులు నిర్వహించే సాం స్కృతిక కార్యక్రమాలను ముందుగానే తిలకిం చి ఎంపిక చేయాలని డీఈవోను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామా రావు, ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, డీఎస్పీ మోహన్‌కుమార్, మున్సి పల్ కమిషనర్ జయంత్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో రాంరెడ్డి, తాసీల్దార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్నకలె క్టర్ఉ దయ్‌కుమార్ , పాల్గొన్న ఉన్నతాధికారులు

కేంద్రమంత్రికి స్వాగతం పలికిన కలెక్టర్

కేంద్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి మహేం ద్రనాథ్ పాండే నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనకు హాజరైన సందర్భంగా శుక్రవారం కలెక్టర్ ఉద య్‌కుమార్ స్థానిక హిమాలయ హోటల్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన అనంతరం కొద్దిసేపు ఆయ నతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి మంత్రి ఆరా తీయగా, జిల్లాలో కేంద్ర పథకాల అమలు సమర్థవంతంగా జరుగుతుందని కలె క్టర్ వివరించారు. ముద్ర తదితర రుణాల అమ లును మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ ప్రాంత పంటలసాగు పరిస్థితి గురించి కేంద్ర మంత్రి అడుగగా, నాగర్‌కర్నూల్ రైతాంగం పంటలసా గులో ఎప్పటికప్పుడు ఆధునాతన పద్ధతులు అవలంభిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలి యజేశారు. జిల్లాలో వరిసాగు ప్రధానమైనప్ప టికీ, ఇతర మిశ్రమ పంటలను కూడా సాగుచే స్తారని వివరించారు. కలెక్టర్ వెంట నాగర్‌క ర్నూల్ ఆర్డీవో రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

మైనార్టీ గురుకులానికి దరఖాస్తులకు ఆహ్వానం

కల్వకుర్తి రూరల్, జనవరి 19 : పట్టణంలోని మైనార్టీ బాలికల గురు కులంలో 2024-25 విద్యా సంవత్స రానికి ఐదో తరగతిలో ప్రవేశానికి సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తు నట్లు ప్రిన్సిపాల్ కిరణ్మయి శుక్రవారం పేర్కొన్నారు. ఐదో తరగతిలో ప్రవేశా నికి ము స్లిం, క్రిస్టియన్, పార్శి, ఎస్సీ, ఎస్టీ బాలికలు ఈనెల 18 గురువారం నుంచి ఫిబ్రవరి 6 వరకు ఆధార్‌కార్డు జిరాక్స్‌తో పాఠశాలలోలేదా www. tmreistelan gana.cgg. gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు నని ఆమె తెలిపారు. దరఖాస్తుల్లో మొదట స్వీకరించిన వారికి ప్రాధాన్య త సీటును ఇవ్వడంతో పాటు మిగితా వారికి లక్కీడిప్ ద్వారా సీటు కేటా యించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 7331170833 నెంబ ర్‌ను సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

నవోదయ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

కొల్లాపూర్‌లో నవోదయ పరీక్షా కేంద్రాన్నిప రిశీలిస్తున్న నిర్వాహకులు

కొల్లాపూర్, జనవరి 19 : నవోదయలో ఆరో తరగతి ప్రవేశం కోసం శనివారం నిర్వ హించే పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్ట ణంలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా ఇందులో జిల్లా పరిషత్ గాంధీ స్మార కోన్నత, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లల్లో పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు బంగా రు శోభారాణి, నిర్మల తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో బెంచీల పై విద్యార్థులకు కేటాయిం చిన హాల్ టికెట్ నెంబర్లను వారు శుక్రవారం పరిశీలించారు. ప్రవేశ పరీక్ష ఉదయం 11:30 నుంచి మాధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. విద్యా ర్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాల్లోకి చేరుకోవాలని, పరీక్షలకు 386 మంది హాజరు కానున్నట్లు తెలిపారు.

నేడు జవహర్ నవోదయ పరీక్ష

కల్వకుర్తి రూరల్, జనవరి 19 : 2024 - 25 విద్యా సంవత్సరానికి జనవహర్ న వోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో ప్రవే శానికి శనివారం పరీక్ష నిర్వహిస్తునట్లు ఎంఈవో బాసునాయక్ శుక్రవారం ప్రకట నలో తెలిపారు. పట్టణంలోని జెడ్పీ బాలిక ల ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం 11:30 నుంచి 1:30 గంటల వరకు నిర్వహిం చనున్న ప్రవేశ పరీక్షకు 286 మంది వి ద్యార్థులు హాజరుకానున్నారని పరీక్షకు హా జ రయ్యే విద్యార్థులు పాఠశాల వద్దకు 10:30 గంటల వరకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు తమతమ హాల్‌టికెట్, బాల్‌పెన్స్‌తో పరీక్షా కేంద్రానికి రావాలని ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తు వులు తీసుకురావద్దని ఎంఈవో సూచించారు. పరీక్షా కేంద్రానికి నిర్ణీత సమయంలో చేరుకో వాలని నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రం లోకి అనుమతించరని ఆయన తెలిపారు.

ప్రతిఇంటిపై కాషాయజెండా ఎగురవేద్దాం..

కల్వకుర్తి రూరల్, జనవరి 19 : అయోధ్య లో శ్రీరామ మందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపనో త్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని హిం దూబాంధవులు అందరూ తమ ఇండ్లపై శ్రీరా ముడి చిత్రంతో ఉన్న కాషాయజెండాను ఎగర వేద్దామని రాంభూపాల్‌రెడ్డి కోరారు. శుక్ర వారం పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆల యంలో హిందూవాహిని, ఆర్ఎస్ఎస్ కార్యక ర్తలకు వారు 516 జెండాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయో ధ్యరాముడి విగ్రహ ప్రతిష్ఠను హిందువులంతా పండగలా నిర్వహించుకుందామన్నారు.

ఈనెల 22న సెలవు ప్రకటించాలి

అచ్చంపేటటౌన్, జనవరి 19 : అయోధ్య లో రాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఈ నెల 22 తేదీన సెలవు ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కా ర్యదర్శి శేఖర్ శుక్రవారం ఎంఈవో రామారా వుకు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు ఎ న్నో ఏండ్ల నుంచి అయోధ్యలో శ్రీరాముని ప్రా ణః ప్రతిష్ఠ కోసం ఎదురు చూస్తున్నారని, ఆ కా ర్యక్రమం ఈ నెల 22న నిర్వహిస్తుండడంతో ఆ రోజు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించా లని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు అరవిందరావు, జిల్లా కార్య దర్శి జగదీశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమే శ్, రాంగోపాల్‌గౌడ్, అచ్చంపేట, బల్మూర్, ఉప్పునుంతల మండలాల తపస్ అధ్యక్షకార్య దర్శులు, సంఘం సభ్యులు, ఇతర నాయ కులు, డీఈవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో విద్యాధికారికివిన తిపత్రంఅం దిస్తున్న తపస్ సభ్యులు

కృష్ణప్రసాద్‌గౌడ్ మృతి క్రీడలకు తీరనిలోటు

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 19 : ఎస్పీసీ కార్యదర్శి దుర్గం కృష్ణప్రసాద్‌గౌడ్ అకాల మ రణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, పాఠశా ల క్రీడలకు తీరని లోటని డీఈవో గోవిందరా జులు అన్నారు. శుక్రవారం డీఈవో కార్యాల యంలో దుర్గం కృష్ణప్రసాద్‌గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఆయన గుండెపోటుతో అకాల మరణం సంభవించడం జిల్లా విద్యా శాఖకు తీరని లో టు అన్నారు. స్నేహ పూర్వకంగా ఉంటూ ప్రతి ఒక్కరి మన్ననలు పొందిన వ్యక్తి కృష్ణప్రసాద్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో వివి ధ ఉపా ధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యా యులు, డీఈవో కార్యాలయ అధికారులు, సిబ్బంది, కేజీబీవీల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణప్రసాద్‌గౌడ్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న డీఈవో, ఉపాధ్యాయులు

కొనసాగుతున్న ఉత్సవాలు

అచ్చంపేటరూరల్, జనవరి 19 : ఉమ్మడి జిల్లాలో జరిగే ప్రధాన ఉత్సవాల్లో రంగాపూ ర్ ఉర్సు, ఉమామహే శ్వర బ్రహ్మోత్సవాలు ఒకటిగా చెప్పవచ్చు. ఇక్కడ హిందూ, ముస్లింలు కలిసి మెలి సి వేడుకలు నిర్వహిం చడంతో మతసామరస్యం ఉట్టిపడుతున్నది. ఉ మామహేశ్వరంలో శుక్రవారం ఉదయం గ వ్యాంత పూజలు,రుద్రాభిషేకం, రుద్రహోమం, అవాహిత దేవతహోమం, మూర్తిహోమం, శేష హోమం, పూర్ణహుతి, వసంతోత్సవంతోపాటు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా రంగాపూర్ హజ్రత్ నిరంజన్ షావలి ఉర్సుకు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు కందూర్లు చేసి దర్గాలో పాతే హాలు ఇచ్చి దర్గాను సందర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ, దర్గా నిర్వాహకులు ఏర్పాట్లు చేయగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ కృష్ణకిశోర్ ఆధ్వర్యంలో పోలీస్ బందో బస్తు నిర్వహించారు.

పల్లకిసేవాలో చైర్మన్ సుధాకర్,ఈఓ శ్రీనివాసరావు, భక్తులు

నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

కొల్లాపూర్, జనవరి 19 : నిరుద్యోగు లకు ప్రభుత్వ రంగసంస్థలో ఉపాధి అవకా శాలు కల్పిస్తూ, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బీఆర్ ఎస్వీ జిల్లా నా యకుడు శేఖర్ రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్ట ణంలో బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన విద్యా విధానం రద్దు చేయాలని, విద్యారంగాన్ని కార్పొరేటీకరణ చేయొద్దని సూచించారు. యూనివర్శిటీల్లో వివక్ష రూపుమాపేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురావా లని ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగానికి కేంద్ర బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటా యించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.7,792 కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించి పెంచిన మెస్ చార్జీలు తక్షణమే అమలు చేయాలన్నారు.

అందుబాటులో యూరియా

కల్వకుర్తి, జనవరి 19 : పీఏసీసీఎస్‌లో 45 టన్నుల (1000 బస్తాలు) యూరియా రైతులకు అందుబాటులో ఉందని పీఏసీసీ ఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి తెలిపారు. యూరి యా కావాల్సిన రైతులు ఆధార్, పట్టాదాస్ పాస్ జిరాక్స్‌తను తమ వెంట తెచ్చుకోవా లని చెప్పారు. యూరియా బస్తాధర రూ. 267 ఉందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

తిమ్మాజిపేట, జవవరి 19 : గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని ఎంపీడీవో కరుణశ్రీ సూచించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక(జీపీడీపీ) లో భాగంగా మండలంలో మరికల్, బాజీ పూర్, బావాజీపల్లి, చంద్రాయన్‌పల్లి, హ నుమాన్‌తండా, కోడుపర్తి, మారేపల్లి, నేర ళ్లపల్లి, ఎదిరేపల్లి గ్రామాల్లో శుక్రవారం గ్రా మసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సరానికి గానూ గ్రామం లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వాటికి అయ్యే ఖర్చులకు సంబంధించి ప్రణాళికలు రూపొందించినట్లు ఎంపీడీవో తెలిపారు. గ్రామసభల్లో ఎంపీవో బ్రహ్మచారితోపాటు సర్పంచులు, కార్యదర్శులు, పాల్గొన్నారు.

ట్రిపుల్‌రైడింగ్‌ను నియంత్రించాలి

కొల్లాపూర్,జనవరి 19 : మైనర్లు వాహ నాలు నడపడాన్ని, ట్రిపుల్ రైడింగ్‌తోపా టు అతివేగాన్ని నియంత్రించాలని కొల్లా పూర్ మాలల చైతన్య సమితి ఆధ్వర్యంలో యువకులు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ 18 ఏండ్లలోపు యువకులు గంజాయి, మద్యం సేవించి అతివేగంగా రోడ్డ పై ట్రిపుల్ రైడింగ్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడుఅలవాట్లకు బానిసలుగా మారి వారి భవిష్యత్‌ను, తల్లి దండ్రుల ఆశయాలను నెరవేర్చకుండా కడుపుకోత గురిచేస్తున్నారన్నారు. అందుకే పోలీసులు యువతకు అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసు కోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. విన తిపత్రం అందించిన వారిలో సురేందర్, సందీప్, వెంకట్రాములు ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 19 : విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని క్లాస్‌మేట్ క్లబ్ ఫౌండర్ రాఘవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1967 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ వి ద్యార్థులు పాఠశాలకు సీసీ కెమెరాలను అం దజేశారు. అదేవిధంగా అదే బ్యాచ్‌కు చెం దిన ఇంద్రారెడ్డి రూ.15వేలతో పాఠశాలకు వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించారు. కార్య క్రమంలో రాజయ్య పాల్గొన్నారు.

ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలి

బల్మూరు, జనవరి 19 : మండలంలో నిర్మించే ఉమమహేశ్వర ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలని అచ్చంపేట వ్యవసాయ మార్కె ట్ కమిటీ డైరెక్టర్ వేముల శివశంకర్ అన్నా రు. శుక్రవారం ఆయన విలేకరులతో మా ట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ ద్వారా మండలం లోని అనంతవరం, మైలారం, బల్మూరు, అంబగిరి గ్రామలకు చెందిన బీద, పేద రైతులు తమ వ్యవసాయ భూములు పూర్తిగా కోల్పోవడం జరుగుతుందన్నారు. ప్రాజెక్ట్‌ను అటవీప్రాంతంలో నిర్మిస్తే రైతు లకు నష్టం జరుగకుండా ఉంటుందని కేవ లం కాల్వల ద్వారానే సాగునీరందించేందు కు చర్యలు తీసుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, NEELAMMA alias T NEELAMMA alias KAGITALA LEELA, D/o T BALRAM, Qualification: SSC, Employed as MPHA(F), Primary Health Center, Peddamandadi Mandal, Government of Telangana, Emp ID No. 1736552, shall henceforth be known as T LEELA, W/o KAGITALA SURENDER

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.

NT-319415-All

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.

NT-319803-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

అధ్యాయనోత్సవాలు ప్రారంభం

బిజినేపల్లి, జనవరి 19 : మండలంలోని పట్టెం వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురు వారం రాత్రి వెంకన్న అధ్యాయనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సంద ర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమన్నారా యణ, కృష్ణమాచార్యుల నేతృత్వంలో అల్వా ర్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. దివ్య క్షేత్రంగా గుర్తిం పబడే దేవాలయాల్లో అతికీలకమైన ఈ పవిత్రో త